**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 24 మే, 2020.**

## టిటిడి ఆస్తుల వేలం ఉపసంహరించుకోవాలి

తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన తమిళనాడు రాష్ట్రంలో ఉన్న టిటిడి ఆస్తుల విక్రయ ప్రతిపాదనల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

టిటిడి దేవాదాయ శాఖకు సంబంధించి 1987లో చట్టం తెచ్చింది. అందులో యాత్రికుల సౌకర్యాలు, సంక్షేమం లక్ష్యంగా బోర్డు వ్యవహరించాలని కోరింది. ప్రజలు భక్తి, సేవా భావంతో తిరుమల తిరుపతి దేవస్థానానికి విరివిగా కానుకలు, స్థిరాస్తులు ఇస్తున్నారు. వాటిమీద ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి ఖర్చు పెట్టాలన్న విధానం చాలా కాలంగా అమలులో ఉన్నది. అందువల్ల స్థిరాస్థుల మీద ఆదాయాలు రాబట్టి సంక్షేమం మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాము.

ఇప్పుడు ఆస్తులు కాపాడడం కష్టంగా ఉన్నందున అమ్ముతున్నామన్న వాదన ప్రభుత్వం చేస్తోంది. ఇది తర్కానికి నిలబడదు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. సేవా దృక్పథంతో ఇచ్చిన స్థిరాస్థుల్ని కాపాడి ప్రజలకు సేవలందించాలని కోరుతున్నాము. దేవస్థానం బోర్డు ప్రజలకు సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యా, వైద్య సేవలకు భక్తుల కానుకల్ని వినియోగిస్తోంది. ఇటీవల స్విమ్స్ వైద్యశాల యాజమాన్యాన్ని పూర్తిగా దేవస్థానమే స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నది. ప్రజలు హర్షించారు. అలాగే మరిన్ని చర్యలు చేపట్టేదానికి ఈ ఆస్తుల పరిరక్షణ బాధ్యతను కూడా టిటిడి బోర్డే స్వీకరించాలి. అందుకు ప్రభుత్వ సహకారం కూడా పొందాలి. అందువల్ల స్థిరాస్తుల అమ్మకాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఈ సందర్భాన్ని కూడా బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలని ప్రజలకు సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి